Grams : " PRAKASM BANK " Ph: 08592 -232667 , 233726

**THE PRAKASAM DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., NO. J. 551**

**( Post Box No. 38) Central Office: GOVERNOR ROAD, ONGOLE -523001 , (A.P.)**

Email : ceo_pksm@apcob.org

Adm/L&A/Cash Credit File No. /2020-21 Dt: 11.05.2020

## సర్క్యులర్

విషయము: మన జిల్లా బ్యాంకు బ్రాంచీల నందు "బి" క్లాస్ మెంబరు గా ఉన్న రైతులకు వ్యవసాయ అనుబంధ ఖర్చుల నిమిత్తం క్యాష్ క్రెడిట్ ద్వారా ఋణములు మంజూరు చేయుట - విధి విధానములు- తెలుపుట - గురించి.

సూచిక: సర్క్యులేషన్ అజెండా తీర్మానం నెం.2 తేది.07.05.2020

*******

పై సూచిక ప్రకారం మన జిల్లా యందు గల బ్రాంచీలలో "బి" క్లాస్ మెంబరుగా ఉండి వ్యవసాయ భూములు కల్గిన రైతులకు అర్హత మేరకు వ్యవసాయ అనుబంధ ఖర్చుల నిమిత్తం అదనముగా క్యాష్ క్రెడిట్ ఋణము మంజూరు చేయుటకు ఆమోదించియున్నారు. అదే విధంగా క్యాష్ క్రెడిట్ ఋణము పొందుటకు నియమ నిబంధనలు, గరిష్ట పరిమితులను ఆమోదించి యున్నారు.

కావున అందరు బ్రాంచి మేనేజర్లు / సూపర్‌వైజర్లు తమ బ్రాంచీల పరిధిలోని అర్హత కల్గిన రైతులకు అదనపు వ్యవసాయ ఖర్చులు నిమిత్తం క్యాష్ క్రెడిట్ ఋణ పధకము నందు సూచించిన విధివిధానముల కు లోబడి ఋణములు మంజూరు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

విధివిధానములు జతపరచడమైనది. దరఖాస్తు కాపి మెయిల్ చేయడమైనది.

ముఖ్యకార్యనిర్వహణాధికారి

టు

అందరు బ్రాంచి మేనేజర్లు / సూపర్‌వైజర్లకు,

అందరు నోడల్ అధికారులకు తగు చర్యల నిమిత్తం,

నకలు అధ్యక్షుల వారి పేషికి తగు సమాచారము నిమిత్తం.

## క్యాష్‌క్రెడిట్ ఋణపథకము - విధి విధానములు

1. జిల్లా బ్యాంకు బ్రాంచినందు "బి: క్లాస్ సభ్యత్వము కల్గిన రైతులు క్యాష్‌క్రెడిట్ ఋణము పొందుటకు అర్హులు.

2. అదనపు వ్యవసాయ ఖర్చులు నిమిత్తం మాత్రమే క్యాష్‌క్రెడిట్ ఋణము మంజూరు చేయవచ్చును.

3. క్యాష్‌క్రెడిట్ ఋణము మంజూరు రైతు యొక్క పట్టాదారు పాసు పుస్తకము / భూమి యాజమాన్యపు హక్కు పత్రము లేదా ఈ పాస్ బుక్ ప్రకారము 1 "బి" మరియు అడంగల్స్ సరిపోల్చి నిర్ధారించవలెను.

4. రైతు ఖాతానెంబరు లోని సక్రమముగా యున్న సర్వే నెంబర్లు, వాని విస్తీర్ణములు మాత్రమే క్యాష్‌క్రెడిట్ ఋణ మార్ట్‌గేజ్ బాండు నందు తనఖాగా తీసుకోవలెను.

5. క్యాష్‌క్రెడిట్ ఋణము పొందు రైతుల భూములపై ఏమైనా తనఖా ఎంట్రీలు వచ్చిఉన్నచో ఇ.సి నందు పరిశీలన చేసి వాటిని రిలీజ్ చేయించవలెను.

6. క్యాష్ క్రెడిట్ మంజూరుచేయుటలో ముందుగా సంబంధిత సబ్ రిజిష్ట్రార్ ఆఫీసువారి నుండి సర్వే నెంబరువారీగా వ్యాల్యూషన్ సర్టిఫికేట్ తెప్పించవలెను.

7. క్యాష్‌క్రెడిట్ ఋణ పరిమితి నిర్ణయించుటలో యస్.ఆర్.ఓ వ్యాల్యూయేషన్ రూ.2.00 లక్షలు అంతకంటే తక్కువగా భూముల విలువ యున్నచో 100% విలువను, రూ.2.00 లక్షలకంటే భూముల విలువ ఎక్కువగా యున్నచో గరిష్టముగా రూ 2.00 లక్షల విలువను మాత్రమే పరిగణన లోనికి తీసుకొనవలయును.

8. క్యాష్‌క్రెడిట్ ఋణ పరిమితి గరిష్టముగా రూ.3.00 లక్షలు మాత్రమే.

9.. క్యాష్‌క్రెడిట్ ఋణ వడ్డీరేటు 10% గా నిర్ణయించి ఉంచడమైనది.

10. క్యాష్‌క్రెడిట్ ఋణ మంజూరులో 10% షేరు ధనము వసూలుపరచవలెను.

11. క్యాష్‌క్రెడిట్ ఋణ కాలపరిమితి 2020-21 సంవత్సరపు గడువు తేది.31.03.2021 గా నిర్ణయించడమైనది.

12. క్యాష్‌క్రెడిట్ ఋణము రైతు సేవింగ్స్ ఖాతా ద్వారా మాత్రమే బట్వాడా చేయవలెను.

13. క్యాష్‌క్రెడిట్ ఋణము రైతు పేరిట వెబ్ ల్యాండ్ పోర్టల్ నందు చార్జిక్రియేషన్ చేయవలెను.

14. క్యాష్‌క్రెడిట్ ఋణ బట్వాడా జరిగిన తదుపరి ఋణ ధరకాస్తులు బ్రాంచి మేనేజరు గారి కస్టడిలో ఉంచవలెను.

15. క్యాష్ క్రెడిట్ ఋణములకు సంబంధించి బ్రాంచీలయందు ప్రత్యేక లోన్ కేస్ నెం. (యల్.సి.నెం.) రిజిష్టరు మరియు లోన్ లెడ్జర్ యుండవలెను.

16. క్యాష్‌క్రెడిట్ అప్లికేషన్ యల్.సి.నెం వివరములు ప్రతి 15 రోజులకొకసారి కేంద్రకార్యాలయమునకు పంపవలెను.

17. క్యాష క్రెడిట్ అప్పు ధరకాస్తులను సంబంధిత నోడల్ అధికారులు బ్రాంచీలను సందర్శించినపుడు నిబంధనలను అనుసరించి ఋణ బట్వాడా గావించినది, లేనిది తనికీ చేసి ఏమైనా లోపములు యున్నచో కేంద్ర కార్యాలయము వారికి నివేదిక ఇవ్వవలసినదిగా సూచించడమైనది.

ముఖ్యకార్యనిర్వహణాధికారి